# CLASS - 3

## READINESS


| S. No. | SUBJECT | Page No. |
|---|---|---|
| 1. | తెలుగు సంసిద్ధత | 1 - 28 |
| 2. | ENGLISH - READINESS | 29 - 54 |
| 3. | MATHS - READINESS | 55 - 106 |
| 4. | EVS - READINESS | 107 - 173 |



© Government of Andhra Pradesh, Amaravati



*First Published 2026*



**DISCLAIMER**

Any form of copying of the content, information and illustrations from this book is a punishable offence.

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published. Without a similar condition including this condition being imposed on the subsequent purchaser. The copyright holder of this book is the Commissioner of School Education, Amaravati, Andhra Pradesh.



This book has been printed on 70 GSM, SS Maplitho, Title Page 220 GSM, White Artcard.

**Published by Samagra Shiksha & SCERT - Government of Andhra Pradesh, Amaravati.**



AP SCERT





https://amaravathiteacher.com

# సంసిద్ధతా ఉద్దేశం...

## తెలుగు

ఈ సంసిద్ధత పుస్తకం ద్వారా పిల్లలు తెలుగు భాషకు సంబంధించిన ప్రాథమిక అంశాలను క్రమంగా నేర్చుకుంటారు. అక్షరమాల, సరళాక్షరాలు, గుణింతాక్షరాలు, మహాప్రాణాక్షరాలు, ద్విత్వాక్షరాలు, సంయుక్తాక్షరాలు, పదాలు, వాక్యాలు, పేరాలు వంటి అంశాల ద్వారా పిల్లల్లో చదవడం, రాయడం, భావవ్యక్తీకరణ నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి. అక్షరాలను గుర్తించడం, పదాలను చదవడం, వాక్యాలను తయారు చేయడం వంటి సామర్థ్యాలు బలపడతాయి. ఆటల ఆధారిత, అనుభవాత్మక కృత్యాల ద్వారా పిల్లల్లో భాషపై ఆసక్తి పెరుగుతుంది. ఈ పుస్తకం పూర్తయ్యే నాటికి పిల్లల్లో తెలుగు భాషా నైపుణ్యాలలో గణనీయమైన విద్యాసామర్థ్య అభివృద్ధి కనిపిస్తుంది.

## English

Through this readiness book children develop basic English language skills such as identifying alphabets, reading simple words, understanding actions and emotions, forming simple sentences. Activities like tracing, matching, word reading and picture-based tasks help children improve their listening, speaking, reading and writing skills. By the end of the book, children show noticeable improvement in vocabulary, reading ability and confidence in using English in daily situations.

## Mathematics

This readiness book helps children strengthen their foundational mathematical concepts such as numbers, shapes, size (big/small), comparison (more/less), patterns and sequencing. It also introduces basic operations like addition, subtraction, multiplication and division in a simple and meaningful way. Through hands-on activities, games, real-life examples, children learn to count, compare, calculate and solve simple problems. By the end of the book, children develop strong number sense, logical thinking and problem-solving skills. They also gain confidence in applying mathematical concepts in daily situations, which builds a solid foundation for future learning.

## EVS

Through this readiness book, children develop an understanding of their surroundings, including family, school, plants, animals, birds, food, body parts, community helpers and means of transport. Picture-based and real-life activities help children connect classroom learning with daily life. By the end of the book, children demonstrate improved observation skills, awareness of their environment and the ability to apply their learning in real-life contexts.

Across all subjects, gamification-based activites are integrated to make learing joyful, interactive, and meaningful. These activites encourage active participation, peer learning, and self-confidence among children.

Printed in India
at the A.P. Govt., Textbook Press,
Amaravati, Andhra Pradesh.

AP SCERT



https://amaravathiteacher.com

# సంసిద్ధత

## తెలుగు

X5K2S8




3వ తరగతి

**ఉపాధ్యాయులకు సూచనలు:**

1. భాషా నైపుణ్యాల సాధనలో భాగంగా జూన్ నెలలో సంసిద్ధత కార్యాచరణ అమలు చేయాలి.
2. ఈ సంసిద్ధత కార్యాచరణ రోజువారి కృత్యాలను ఖచ్చితంగా నిర్వహించాలి.
3. పాఠశాలకు సరఫరా చేసిన వివిధ రకాల బోధనాభ్యసన సామాగ్రి, FLN-TLM Kit, TaRL, Jaadui Pitara Kit, ఇతర వనరులు ఉపయోగించాలి.
4. ముందు రోజు నేర్పిన అంశాలను మరుసటిరోజు పునశ్చరణ చేస్తూ కృత్యాలను కొనసాగించాలి. ప్రతిరోజు ఉక్తలేఖనం నిర్వహించాలి.

https://amaravathiteacher.com

# 1వ రోజు — అక్షరమాల, సరళ పదాలు

**అభ్యసన ఫలితాలు:**

- గేయాన్ని అభినయంతో పాడగలరు.
- అక్షరమాలలోని అక్షరాలను గుర్తించగలరు. చదవగలరు.
- సరళ పదాలను చదవగలరు. రాయగలరు.

## అభినయగేయం:

అ, ఆ లు దిద్దుదాం – అమ్మ మాట విందాం
ఇ, ఈ లు చదువుదాం – ఇల్లు కట్టడం చూద్దాం
ఉ, ఊ లను దిద్దుదాం – ఉడతలను చూద్దాం
ఎ, ఏ, ఐ అంటూ – ఐస్‌క్రీమ్ తిందాం
ఒ, ఓ, ఔ అంటూ – ఓనమాలు దిద్దుదాం
అం, అః అంటూ – అందరము ఆడుదాం.





## భాషాక్రీడ: ఆగండి – అక్షరాలు చెప్పండి.

నేలపై వృత్తాకారంలో గీత గీయాలి. దానిలో అక్షరమాలలోని అక్షరాలను రాసి లేదా అక్షరాల ఫ్లాష్ కార్డులు పెట్టి విద్యార్థులను చుట్టూ గుండ్రంగా తిరగమనాలి. ఉపాధ్యాయుడు ఆగమన్నప్పుడు వారు ఆగి ఎదురుగా ఉన్న అక్షరాల కార్డులను తీసి చదవమనాలి. వాటితో వచ్చే పదాలను చెప్పించాలి.



**కింది పదాలను చదవండి.**

| | | | |
|---|---|---|---|
| అల | గద | ఎడమ | మడత |
| ఆట | జడ | పడవ | కమల |
| ఈగ | తల | తబల | బలపం |
| ఓడ | నగ | ఊయల | కలశం |



AP SCERT


సాధనపత్రం 1 | **అక్షరమాల, సరళపదాలు** | తేది

## చదవడం - వ్యక్తపరచడం

**అ) కింది గళ్ళలోని అక్షరాలను చదవండి. అంకెల ఆధారంతో సరైన పదాలు రాయండి**

| | ఈ | గ | క | త | ల |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |

ప



**ఉదా:**

1,2 గళ్ళలోని అక్షరాలను కలిపి రాయండి. ఈగ

1,3 గళ్ళలోని అక్షరాలను కలిపి రాయండి. ______

4,5 గళ్ళలోని అక్షరాలను కలిపి రాయండి. ______

6,5,3 గళ్ళలోని అక్షరాలను కలిపి రాయండి. ______

3,5,6 గళ్ళలోని అక్షరాలను కలిపి రాయండి. ______

## రాయడం

**ఆ) అక్షరాలను కలిపి చదవండి. రాయండి.**


అ → ల ______, మల ______, రక ______, టక ______

చ → వక ______, దరం ______, లనం ______, కచక ______

**ఇ) కింది చిత్రాలను గుర్తించి పేర్లు రాయండి.**


______


______


______

**ఈ) కింది వాటిలో అచ్చులేని పదాన్ని గుర్తించండి.** ( )

అ) ఊయల ఆ) ఈల ఇ) కడవ ఈ) ఒక

**ఉ) ఉక్తలేఖనం:**

1. ______ 2. ______ 3. ______ 4. ______

5. ______ 6. ______ 7. ______ 8. ______

9. ______ 10. ______

ఉపాధ్యాయుని సంతకం

AP SCERT



https://amaravathiteacher.com

# 2వ రోజు అల్పప్రాణాక్షరాలు, మహాప్రాణాక్షరాలు

**అభ్యసన ఫలితాలు :**

- గేయాన్ని అభినయంతో పాడగలరు.
- అల్పప్రాణాక్షరాలు, మహాప్రాణాక్షరాలు గుర్తించగలరు. చదవగలరు.
- అల్పప్రాణాక్షర, ప్రామహాప్రాణాక్షర పదాలను చదవగలరు, రాయగలరు.

## అభినయగేయం


**కింది గేయాన్ని విద్యార్థులతో అభినయంతో పాడించండి.**



ఆటల పాటల పిల్లల్లారా విన్నారా మీరీ మాటలు
ఋషి అన్నా, ముని అన్నా ఒకటే ఒకటే
ఝషమన్నా, చేపన్నా ఒకటే ఒకటే
నఖమన్నా, గోరన్నా ఒకటే ఒకటే
ఖగమన్నా, పక్షన్నా ఒకటే ఒకటే
మేఘమన్నా, మొయిలన్నా ఒకటే ఒకటే
ఛత్రమన్నా, గొడుగన్నా ఒకటే ఒకటే
కంఠం అన్నా గొంతు అన్నా ఒకటే ఒకటే
అర్థం ఒకటే మాటలు వేరు
వస్తువు ఒకటే పేర్లే వేరు.

## భాషాక్రీడ: నా జత ఎవరు?


విద్యార్థులను రెండు జట్లుగా చేసి ఒక జట్టు వారికి అల్ప ప్రాణాక్షర (క, గ, చ, జ, ట, డ, త, ద, ప, బ) కార్డులు మరొక జట్టు వారికి మహాప్రాణాక్షర (ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ, ధ, ఫ, భ ) కార్డులు ఇవ్వాలి. మొదటి జట్టులో విద్యార్థి అల్పప్రాణాక్షర కార్డును చూపించి నా జత ఎవరు? అని అడగగా, రెండవ జట్టులోని అదే మహాప్రాణాక్షరం ఉన్నవారు కార్డుతో వచ్చి నిలబడాలి. విద్యార్థులందరికీ అక్షరాలను భేదం చూపిస్తూ పలికించాలి. ఈ విధంగా విద్యార్థులందరిచే ఆడించాలి.





**కింది పదాలను చదవండి.**

| | | |
|---|---|---|
| కరం | - | ఖగం |
| గద | - | ఘటం |
| చదరం | - | పింఛం |
| జలం | - | ఝషం |
| టపాకాయ | - | కమఠం |





| | | |
|---|---|---|
| డజను | - | ఢంకా |
| తల | - | రథం |
| దండ | - | ధనం |
| పలక | - | ఫలం |
| బలపం | - | భజన |





AP SCERT

సాధనపత్రం 2 — అల్పప్రాణాక్షరాలు, మహాప్రాణాక్షరాలు — తేది

## చదవడం - వ్యక్తపరచడం


**అ) కింది పదాలను చదవండి. గడిలో ఉన్న అక్షరాన్ని పదాలలో గుర్తించి సున్నా '◯' చుట్టండి.**

1) ఘనం, ఘటం, మేఘం, సంఘం — ఘ

2) ఝుంకారం, ఝషం, ఝరి, ఝరం — ఝ


3) శంఖం, శేఖర్, రేఖ, ఖగం — ఖ

4) పాఠశాల, కమఠం, పాఠం, హఠం — ఠ



**ఆ) కింది పదాలను చదవండి, పదాలలోని మహాప్రాణాక్షరాలకు సున్నా '◯' చుట్టండి.**

పించం, రథం, ఢంకా, ధరణి, భవనం, ఫణి





## రాయడం

**ఇ) అక్షరాలను కలిపి చదవండి, రాయండి.**


భ — యం, జన, రణి, వాని — ______

ఘ — టన, నత, నం, నుడు — ______

**ఈ) కింది చిత్రాలను గుర్తించి పేర్లు రాయండి.**

 ______

 ______

 ______

**ఉ) 1) కింది వాటిలో సరైన అల్పప్రాణాక్షర పదాల జతను గుర్తించండి.** ( )

అ) కథ, ఝరి ఆ) నడక, కడవ ఇ) ఫలం, భజన ఈ) ధర, ఘనం

**2) కింది వాక్యంలోని ఖాళీలను పూరించండి.**

సీతా .......లం, .........ర్జూరం తియ్యగా ఉన్నాయి.

**ఊ) ఉక్తలేఖనం:**

1. ______ 2. ______ 3. ______ 4. ______

5. ______ 6. ______ 7. ______ 8. ______

9. ______ 10. ______

ఉపాధ్యాయుని సంతకం

AP SCERT


https://amaravathiteacher.com

# 3వ రోజు

# గుణింత గుర్తుల పరిచయం

**అభ్యసన ఫలితాలు:**


- గేయాన్ని అభినయంతో పాడగలరు.
- గుణింత గుర్తులను గుర్తించగలరు. చదవగలరు.
- గుణింత పదాలను చదవగలరు, రాయగలరు.

## అభినయగేయం

**కింది గేయాన్ని విద్యార్థులతో అభినయంతో పాడించండి.**

మామిడి పండు తీపి – జామ పండు తీపి
చింతచిగురు పులుపు – నారింజ పులుపు
కాకరకాయ చేదు – వేపాకు చేదు

ఉసిరికాయ వగరు – నేరేడు వగరు
మిరపకాయ కారం – మిరియాలు కారం
సముద్రం నీరు ఉప్పు – కన్నీరు ఉప్పు.



## భాషాక్రీడ: అచ్చును చూడు – గుణింత గుర్తును చెప్పు.

విద్యార్థులను రెండు జట్లలో వృత్తాకారంగా కూర్చోబెట్టాలి. ఒక జట్టు వారికి అచ్చుల కార్డులను, రెండవ జట్టు వారికి గుణింత గుర్తుల కార్డులను ఇవ్వాలి. మొదటి జట్టు వారు ఏ అచ్చును చూపిస్తారో దానికి సంబంధించిన గుణింతపు గుర్తుకార్డును రెండవ జట్టు వారు చూపించాలి. రెండు జట్ల వారిచే గుణింత గుర్తును పలికించాలి. ఆ గుర్తును బోర్డు మీద అచ్చుతో సహా రాయించాలి.




**కింది పదాలను చదవండి.**

| | | | |
|---|---|---|---|
| నడక | ఉమ | కెరటం | గొలుసు |
| కాకర | నులక | గెల | దోమ |
| చిలక | కూతురు | చేను | చౌక |
| గీతిక | మృగం | మైలు | నౌక |



AP SCERT

సాధనపత్రం 3

# గుణింతాల గుర్తులు

తేది

## చదవడం - వ్యక్తపరచడం

**అ) కింది గుణింత గుర్తులను వాటి అచ్చులతో జతపరచండి.**

| | |
|---|---|
| ో | ఏ |
| ె | ఐ |
| ై | ఈ |
| ే | అ |
| ీ | ఓ |



**ఆ) కింది పదాలు చదవండి. పదాలలో గుణింతాక్షరాన్ని గుర్తించి సున్నా '◯' చుట్టండి.**

| | | | | |
|---|---|---|---|---|
| జామ | హృదయం | పొగ | మీగడ | కెరటం |
| నోరు | గేదె | మౌనం | చురక | దైవం |
| పూజ | శనగ | మిరప | గంప | అంతఃపురం |



## రాయడం

**ఇ) కింది వాక్యాలను చదవండి. గుణింత పదాల కింద గీత గీయండి.**


1) వానాకాలం గొడుగు అవసరం.
2) ఈ ఈక నెమలి ఈక.
3) పాప చేతిలో పలక ఉంది.
4) హంస ఆకాశంలో విహరించింది.
5) ఉష పాఠం చదివింది.



**ఈ) i) కింది పదాలలో గుణింత పదాన్ని గుర్తించండి.** (    )

అ) శనగ ఆ) దండ ఇ) దోమ ఈ) జడ

**ii) ఇచ్చిన చిత్రానికి తగిన పదాన్ని రాయండి.**



**ఉ) ఉక్తలేఖనం:**

1. ________ 2. ________ 3. ________ 4. ________
5. ________ 6. ________ 7. ________ 8. ________
9. ________ 10. ________

ఉపాధ్యాయుని సంతకం



https://amaravathiteacher.com

AP SCERT

# 4వ రోజు — గుణింత పదాలు( ✓, ా, ి, ీ)



**అభ్యసన ఫలితాలు:**

- గేయాన్ని అభినయంతో పాడగలరు.
- గుణింత గుర్తులను గుర్తించగలరు. చదవగలరు.
- గుణింత పదాలను చదవగలరు, రాయగలరు.



## అభినయగేయం


**కింది గేయాన్ని అభినయంతో పాడించండి.**

దీపావళి వచ్చెరా – సందడినే తెచ్చెరా
పిల్లలు భలె మెచ్చెరా – పెద్దలకిది నచ్చెరా
సీత ప్రమిద తెచ్చెరా – దీపం వెలిగించెరా
దీపాలను చూడరా – వెలుగులనే నింపెరా
చిలిపి శీను వచ్చెరా – చిచ్చుబుడ్డి కాల్చెరా.



## భాషాక్రీడ: గుర్తులం గుర్తులం – గుణింతాల గుర్తులం

విద్యార్థులను ఎదురెదురుగా కూర్చోబెట్టి ఒక వరుసలోని విద్యార్థులకు ✓, ా, ి, ీ గుణింత గుర్తుల కార్డులను ఇవ్వాలి. ఇంకొక వరుసలోని వారికి హల్లుల కార్డును ఇచ్చి, ప్రతి హల్లుకు గుణింత గుర్తును చేర్చి పలికించాలి. ఇలా విద్యార్థులందరిచే చేయించి, పలికించాలి.




**కింది పదాలను చదవండి.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| కడవ | జత | కాకర | వాన | కిటికి | జింక | కీటకం | వీణ |
| వనజ | మడత | మాట | జాతర | వినడం | మిఠాయి | జీతం | మీగడ |



**కింది గుణింత వాక్యాలను చదవండి.**

1. ఈ కాయ మామిడి కాయ.
2. ఆ తీగ బీరతీగ.

AP SCERT

సాధనపత్రం 4 | గుణింత పదాలు ( ✓, ా, ి, ీ ) | తేది

## చదవడం - వ్యక్తపరచడం

అ) పదాలు చదవండి. చిత్రాలతో జతపరచండి.

వీణ

సీతాఫలం

చిలుక

మామిడి





ఆ) అక్షరాలను కలిపి పదాలు చదవండి. రాయండి.

పా → త, ట, ప, ర
______
______
______
______

సీ → త, మ, సా, సం
______
______
______
______

## రాయడం

ఇ) గళ్ళలోని అక్షరాల ఆధారంగా పదాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| మి | డ | త | హా |
| ర | కా | కి | రం |
| ప | చీ | మ | తి |

______ ______
______ ______
______ ______
______ ______

ఈ) కింది ఖాళీలను సరియైన అక్షరాలతో పూరించండి.

ణి, మీ, మా, యి, గ, వి, లి, దీ

పిడికి____ ____గడ మిఠా____ వి____నం

ధర ____ ____పం జీ____తం తల____డ

ఉ) ఉక్తలేఖనం:

1. ______ 2. ______ 3. ______ 4. ______
5. ______ 6. ______ 7. ______ 8. ______
9. ______ 10. ______

ఉపాధ్యాయుని సంతకం

AP SCERT


https://amaravathiteacher.com


# 5వ రోజు — గుణింత పదాలు ( ు, ూ, ృ )

**అభ్యసన ఫలితాలు:**

- గుణింత గుర్తులను గుర్తించగలరు. చదవగలరు.
- గుణింత పదాలను చదవగలరు, రాయగలరు.

**కింది చిత్రాలను చూడండి. చదవండి.**

గుడి




తూకం



గృహం




కృష్ణుడు



**భాషాక్రీడ: గెంతండి- గుణింతాక్షరం పలకండి.**

ఉపాధ్యాయుడు నేలమీద ు, ూ, ృ, గుర్తులతో కొన్ని గుణింతాక్షరాలను గడులలో రాయాలి. విద్యార్థులను వరుసగా నిలబెట్టి ఉపాధ్యాయుడు ు, ూ, ృ, గుర్తులలో ఒక గుణింతం గుర్తును చెప్పాలి. విద్యార్థి సరియైన గడిలోనికి గెంతాలి. అక్కడ ఉన్న గుణింతాక్షరాన్ని చదవాలి. ఇలా ప్రతి విద్యార్థిచే చేయించాలి.



**కింది పదాలను చదవండి.**

| | | |
|---|---|---|
| కుడుము | కూర | కృషి |
| తులం | తూకం | తృణం |
| మునగ | మూర | వృక్షం |
| గుడి | గూడు | గృహం |

**కింది గుణింత వాక్యాలను చదవండి.**

1. గులాబి పూవు అందంగా ఉంటుంది.
2. సింహం అడవికి మృగరాజు.





AP SCERT

సాధనపత్రం 5 | గుణింతాల పదాలు (ు, ూ, ృ) | తేది


## చదవడం - వ్యక్తపరచడం


అ) పదాలు చదవండి. చిత్రంతో జతపరచండి.

శునకం 

తూనీగ 

వృక్షం 


పావురం 



ఆ) పదాలను జతపరచి చదవండి. రాయండి.

| | |
|---|---|
| నూలు<br>ఊలు<br>నులక<br>నవారు<br>నాటక<br>భజన | దారం<br>మంచం<br>బృందం |

______________________
______________________
______________________
______________________
______________________
______________________



## రాయడం

ఇ) కింది చిత్రాలను గుర్తించి, పేర్లు రాయండి.





______________ ______________ ______________

ఈ) గీత గీసిన అక్షరానికి సరైన గుణింత గుర్తును చేర్చి రాయండి.

బడగ ______________ రపాయి ______________ ఆకతి ______________

దది ______________ మగం ______________ నలపు ______________

ఉ) ఉక్తలేఖనం:

1. ______________ 2. ______________ 3. ______________ 4. ______________
5. ______________ 6. ______________ 7. ______________ 8. ______________
9. ______________ 10. ______________

ఉపాధ్యాయుని సంతకం

AP SCERT


https://amaravathiteacher.com

# 6వ రోజు గుణింత పదాలు ( ె, ే, ై )

**అభ్యసన ఫలితాలు:**


- గుణింత గుర్తులను గుర్తించగలరు, చదవగలరు.
- గుణింత పదాలను చదవగలరు, రాయగలరు.

**కింది చిత్రాలను చూడండి. పేర్లు చదవండి.**


గెల



గేదె



తేలు




పైరు



**భాషాక్రీడ: “గుణింత పదాలు గుర్తిద్దాం!”**

విద్యార్థులను ఎదురెదురుగా, రెండు జట్లుగా కూర్చోబెట్టాలి. మొదటి జట్టువారికి గుణింత గుర్తుల కార్డులు, రెండవ జట్టు వారికి గుణింత పదాల కార్డులను ఇవ్వాలి. మొదటి జట్టువారు ఉపాధ్యాయుడు సూచించిన గుణింత గుర్తును చూపించాలి. రెండవ జట్టువారు ఆ గుణింత గుర్తుకు సంబంధించిన పదాలను చదవాలి. కృత్యంలో విద్యార్థులందరూ పాల్గొనేలా చూడాలి.




**కింది పదాలను చదవండి.**

| | | |
|---|---|---|
| గెల | గేదె | గైహికం |
| నెల | నేల | నైలు |
| తెలుగు | తేలు | తైలం |
| పెరుగు | పేరు | పైరు |

**కింది గుణింత వాక్యాలను చదవండి.**

1. మన జెండా రంగులు మూడు.
2. ఇది దేవి సైకిలు.



AP SCERT

సాధనపత్రం 6 | గుణింతాల పదాలు ( ె, ే, ై ) | తేది

## చదవడం - వ్యక్తపరచడం



**అ) పదాలు చదవండి. చిత్రంతో జతపరచండి.**


ఒంటె

తేలు

రైలు

ఐదు పైసలు



**ఆ) కింది పదాలు జతపరచి చదవండి. రాయండి.**


| | | |
|---|---|---|
| అరటి | రూపాయలు | ________ |
| భారత | తీగ | ________ |
| మెరుపు | గెల | ________ |
| ఇరవై | దేశం | ________ |



## రాయడం

**ఇ) కింది పదాలు సరిచేసి వాక్యాలు రాయండి.**

1) చేదుగా వేపకాయ ఉంటుంది. ________
2) గెలిచింది పందెం తాబేలు ________
3) కావాలి పూతరేకులు శశికళకు ________
4) వెళ్ళాలి రైలులో మైసూరుకు ________



**ఈ) గళ్ళలోని అక్షరాల ఆధారంగా పదాలు రాయండి.**

| | | | |
|---|---|---|---|
| గె | దె | పా | లు |
| నె | మ | య | బే |
| లి | చీ | మ | తా |
| మై | సూ | రు | రం |

________ ________
________ ________
________ ________
________ ________

**ఉ) ఉక్తలేఖనం:**

1. ________ 2. ________ 3. ________ 4. ________
5. ________ 6. ________ 7. ________ 8. ________
9. ________ 10. ________

ఉపాధ్యాయుని సంతకం

AP SCERT


https://amaravathiteacher.com

# 7వ రోజు — గుణింత పదాలు ( ొ , ో , ౌ )



**అభ్యసన ఫలితాలు:**

- గేయాన్ని అభినయంతో పాడగలరు.
- గుణింత గుర్తులను గుర్తించగలరు, చదవగలరు.
- గుణింత పదాలను చదవగలరు, రాయగలరు.



## అభినయగేయం

**కింది గేయాన్ని విద్యార్థులతో అభినయంతో పాడించండి.**



కోతి పుట్టిన రోజంట
ఢాం ఢాం ఢాం
కొత్త గౌను వేసెనంట
ఢాం ఢాం ఢాం


తలను చక్కగ దువ్వెనంట
ఢాం ఢాం ఢాం
పౌదరు తెల్లగ పూసెనంట
ఢాం ఢాం ఢాం.





## భాషాక్రీడ: "గుండ్రంగా తిరుగుదాం- గుణింతాక్షరం చదువుదాం."

ఉపాధ్యాయుడు మూడు పెట్టెలను తయారు చేసుకుని, ఒక్కొక్క పెట్టెలో, ఒక్కొక్క గుణింత గుర్తు ఉన్న పదాలను ఉంచాలి. విద్యార్థులను పెట్టెల ఎదురుగా నిలబెట్టాలి. ఉపాధ్యాయుడు ఏ గుర్తును చెబితే, విద్యార్థులు ఆ గుర్తు ఉన్న పెట్టెలోని గుణింతాక్షర పదాలను తీసి చదవాలి. ఈ విధంగా విద్యార్థులందరిచే కృత్యాన్ని చేయించాలి.




**కింది పదాలను చదవండి.**

| | | |
|---|---|---|
| నొసలు | నోరు | నౌక |
| మొసలి | మోకాలు | మౌనం |
| గొలుసు | గోడ | గౌను |
| సొరంగం | సోమవారం | సౌధం |

**కింది గుణింత వాక్యాలను చదవండి.**

1. అరుగు మీద గొడుగు ఉంది.
2. మౌనిక పౌదరు పూసుకుంది.



AP SCERT

సాధనపత్రం 7

# గుణింత పదాలు ( ొ, ో, ౌ )

తేది

## చదవడం - వ్యక్తపరచడం

అ) అక్షరాలను కలిపి చదవండి. పదాలు రాయండి.

| | | |
|---|---|---|
| కొన | డం | ______ |
| కొలవ | | ______ |
| తోల | | ______ |
| కోయ | | ______ |
| మోయ | | ______ |

| | | |
|---|---|---|
| గౌ | ను | ______ |
| | రి | ______ |
| | తమి | ______ |
| | రవం | ______ |
| | ళీరాగం | ______ |

ఆ) కింది పదాలు జతపరచి చదవండి. రాయండి.


| | | |
|---|---|---|
| దోమ | చైను | ఉదా : దోమ తెర |
| కొండ | యానం | ______ |
| వన | తెర | ______ |
| నౌకా | భోజనం | ______ |
| సైకిలు | చిలువ | ______ |



## రాయడం

ఇ) కింది చిత్రాలను గుర్తించి, పేర్లు రాయండి.

 ______

 ______

 ______

ఈ) కింది పదాలను చదవండి. ఖాళీలలో సరైన పదాలను రాసి చదవండి.

కొంగ, పాప, గోడ, టోపి, చేప, గొలుసు, పిల్లి, కోతి

ఉదా: కోతి తల మీద టోపి ఉంది. ____

1) కొంగ నోటిలో ______ ఉంది.

2) పాప మెడలో ______ ఉంది.

3) పిల్లి ______ మీద ఉంది.

ఉ) ఉక్తలేఖనం:

1. ______ 2. ______ 3. ______ 4. ______

5. ______ 6. ______ 7. ______ 8. ______

9. ______ 10. ______

ఉపాధ్యాయుని సంతకం

AP SCERT


https://amaravathiteacher.com

# 8వ రోజు

# ఒత్తుల పరిచయం

**అభ్యసన ఫలితాలు:**


- గేయాన్ని అభినయంతో పాడగలరు.
- ఒత్తులను గుర్తించగలరు, ఒత్తు పదాలను చదవగలరు.
- ఒత్తు పదాలను చదవగలరు, రాయగలరు.

## అభినయగేయం

**కింది గేయాన్ని విద్యార్థులతో అభినయంతో పాడించండి.**


చెమ్మచెక్క చారడేసి మొగ్గ
అట్లు పొయ్యంగ ఆరగించంగ
ముత్యాల చెమ్మ చెక్క ముగ్గులెయ్యంగ
రత్నాల చెమ్మ చెక్క రంగులెయ్యంగ

పగడాల చెమ్మచెక్క పందిరెయ్యంగ
పందిట్లో మా బావ పెళ్ళిచెయ్యంగ
సుబ్బరాయుడి పెళ్ళి చూసివద్దాం రండి
మా ఇంట్లో పెళ్ళి మళ్ళీవద్దాం రండి.



## భాషాక్రీడ: "ఒత్తును నేర్చుదాం."

ఉపాధ్యాయుడు నల్లబల్లపై హల్లులను రాయాలి. విద్యార్థులకు వాటికి సంబంధించిన ఒత్తుల ఫ్లాష్‌కార్డును వారి ఎదురుగా ఉంచాలి. ఉపాధ్యాయులు నల్లబల్లపై ఏ హల్లుకైతే సున్నా చుడతారో, విద్యార్థులు ఆ హల్లుకు సంబంధించిన ఒత్తును తీసి, హల్లు ప్రక్కన చేర్చి చదవాలి. ఇలా అన్ని హల్లులకు ఒత్తులను చేర్చి చదివించాలి.




**కింది పదాలను చదవండి.**

| | | |
|---|---|---|
| మొగ - మొగ్గ | లడు - లడ్డు | కప - కప్ప |
| సజ - సజ్జ | అత - అత్త | అమ - అమ్మ |
| అట - అట్ట | వెన - వెన్న | రవ - రవ్వ |

**కింది గుణింత వాక్యాలను చదవండి.**

1. అమ్మ అక్కను పిలిచింది.
2. చెట్టు కొమ్మపై పిచ్చుక వాలింది.



AP SCERT


సాధనపత్రం **8** ఒత్తుల పరిచయం తేది ____

## చదవడం - వ్యక్తపరచడం

**అ) కింది ఒత్తులను హల్లులతో జతపరచండి.**


| | |
|---|---|
| ్చ | ద |
| ్జ | ట |
| ్ద | డ |
| ్డ | చ |
| ్ట | గ |
| ్గ | జ |





**ఆ) కింది పదాలను చదవండి. ఒత్తు అక్షరాలున్న పదాల కింద గీత గీయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| గుంటూరు | బుట్ట | సపోట | మొగ్గ | నేరేడు |
| గుడ్డు | మాధురి | అమ్మ | అక్క | అద్దం |
| కజ్జికాయ | రాగం | తపస్సు | నుయ్యి | తామర |



## రాయడం

**ఇ) కింది పదాలలో గీత గీసిన అక్షరానికి అదే అక్షరం ఒత్తు చేర్చి రాయండి.**

కొబరి ________ బిడ ________ ముద ________ ముగు ________

కప ________ గజెలు ________ చెటు ________ పుచకాయ ________

**ఈ) కింది గళ్ళలోని అక్షరాల ఆధారంగా పదాలు రాయండి.**

| | | | |
|---|---|---|---|
| పా | ప | బు | గ్గ |
| ము | ద్ద | ప | ప్పు |
| ప | చ్చి | గ | డ్డి |
| ఆ | వు | నె | య్యి |

పాప ________ ________

________ ________

________ ________

________ ________

**ఉ) ఉక్తలేఖనం:**

1. ________ 2. ________ 3. ________ 4. ________

5. ________ 6. ________ 7. ________ 8. ________

9. ________ 10. ________

ఉపాధ్యాయుని సంతకం ________

AP SCERT



https://amaravathiteacher.com

# 9వ రోజు — ద్విత్వాక్షరాలు, పదాలు

**అభ్యసన ఫలితాలు :**


- గేయాన్ని అభినయంతో పాడగలరు.
- క, గ, చ, జ, ట, డ, త, న, మ, ల ఒత్తులను గుర్తించగలరు, చదవగలరు.
- ఒత్తు పదాలను చదవగలరు, రాయగలరు.

## అభినయగేయం

**కింది గేయాన్ని విద్యార్థులతో అభినయంతో పాడించండి.**


కొండాపల్లి కొయ్యాబొమ్మా - నీకో బొమ్మ నాకోబొమ్మా
నక్కాపల్లె లక్కా పిడత - నీకో పిడత నాకో పిడత
నిర్మలపట్నం బొమ్మల పలక - నీకో పలక నాకో పలక
బంగినపల్లి మామిడి పండు - నీకో పండు నాకో పండు
ఇస్తానుండూ తెచ్చేదాకా - చూస్తూ వుండు ఇచ్చేదాకా.





## భాషాక్రీడ: "ఒత్తును నేర్చుదాం."

ఉపాధ్యాయుడు ముందుగా నేలపై ఒక వృత్తాన్ని గీయాలి. ఆ వృత్తం వెంబడి ఒత్తుల పదాల కార్డులను పెట్టాలి. విద్యార్థులను వృత్తం చుట్టూ నిలబెట్టాలి. ఉపాధ్యాయుడు రన్.. రన్.. అంటూ పరిగెత్తమని చెప్పాలి. 'స్టాప్' అనగానే విద్యార్థి ఏ ఒత్తు గల పదం దగ్గర ఆగుతాడో, ఆ పదమును చదవమనాలి. ఈ విధంగా అందరు విద్యార్థులు పదాలు చెప్పేంత వరకు ఆటను కొనసాగించాలి.




**కింది పదాలను చదవండి.**

| | | | |
|---|---|---|---|
| అక్కడ | పచ్చిక | బిడ్డలు | కమ్మని |
| టక్కరి | సజ్జలు | పుత్తడి | కప్పలు |
| మొగ్గలు | పట్టాలు | వెన్నెల | చిల్లర |

**కింది గుణింత వాక్యాలను చదవండి.**

1. అద్దాల బస్సు వచ్చింది.
2. చిన్ని కొత్త గౌను వేసుకుంది.




AP SCERT

సాధనపత్రం 9


# ద్విత్వాక్షరాలు, పదాలు

తేది

## చదవడం - వ్యక్తపరచడం

అ) కింది పదాలు చదవండి. ఒత్తు అక్షరాల కింద గీత గీయండి.

| | | |
|---|---|---|
| అత్త | కుక్క | నాన్న |
| మజ్జిగ | బుగ్గ | బొప్పాయి |
| పుట్ట | చెల్లి | సుద్ద |





ఆ) కింది పదాలు జతపరచి చదవండి. రాయండి.

| | |
|---|---|
| మిరపకాయ | కుచ్చులు |
| బందరు | పుడక |
| జమ్మి | బజ్జీలు |
| జడ | లడ్డు |
| ముక్కు | చెట్టు |


ఉదా : మిరపకాయ బజ్జీలు

______

______

______

______



## రాయడం

ఇ) కింది అక్షరాలను కలిపి పదాలు రాయండి.

అ, క, త, బు, పు → ట్ట

______
______
______
______

అ, చి, నా, జొ, వె → న్న

______
______
______
______

ఈ) 1) కింది పదాలలో 'త' ఒత్తు పదాన్ని గుర్తించండి. (   )

అ) అన్న ఆ) సత్త ఇ) అట్ట ఈ) సజ్జ

2) కింది పదాలకు సరియైన ఒత్తులు చేర్చి రాయండి.

1. అమ బొమ 2. వెన గినె 3. బుజాయి గజెలు 4. చెటుపై పిట

______ ______ ______ ______

ఉ) ఉక్తలేఖనం:

1. ______ 2. ______ 3. ______ 4. ______

5. ______ 6. ______ 7. ______ 8. ______

9. ______ 10. ______

ఉపాధ్యాయుని సంతకం

AP SCERT



https://amaravathiteacher.com

# 10వ రోజు — ద్విత్వాక్షరాలు, పదాలు


**అభ్యసన ఫలితాలు:**

- గేయాన్ని అభినయంతో పాడగలరు.
- ద, ప, బ, య, ర, వ, శ, ష, స, హ, ళ ఒత్తులను గుర్తించగలరు, చదవగలరు.
- ఒత్తు పదాలను చదవగలరు, రాయగలరు.

## అభినయ గేయం:

**కింది గేయాన్ని విద్యార్థులతో అభినయంతో పాడించండి.**


చల్ చల్ గుఱ్ఱం చలాకి గుఱ్ఱం
కొయ్యతో చేసిన గజ్జెల గుఱ్ఱం
మువ్వలు మెడలో ముద్దుగ కట్టి
రంగుల హంగులు సింగారించి
వీపుకు జీను సాపుగ వేసి
వదిలేస్తే సరి పరుగెడు గుఱ్ఱం
డెక్కల చప్పుడు టక్ టక్ మంటూ
గజ్జెల మోతలు ఘల్ ఘల్ మంటూ
విచ్చల విడిగా విహరిస్తుంటే
ముచ్చట వేయును ముద్దుల గుఱ్ఱం.





## భాషాక్రీడ: "వేరుచేద్దాం - చదువుదాం."

ఉపాధ్యాయుడు ముందుగా ఒత్తుల పెట్టెలను తయారు చేసుకోవాలి. విద్యార్థులను రెండు జట్లుగా చేసి ఎదురెదురుగా ఉంచాలి. రెండు జట్ల వారికి ఒత్తు పదాల (ద, ప, బ, య, ర, వ, శ, ష, స, హ) కార్డులను ఇవ్వాలి. జట్లలో ఒత్తు పదాలను చదివి, ఏ ఒత్తుకు సంబంధించిన పదాన్ని ఆ ఒత్తు పెట్టెలో వేయమని చెప్పాలి - కృత్యంలో విద్యార్థులందరూ పాల్గొనేలా చూడాలి.




**కింది పదాలను చదవండి.**

| | | | |
|---|---|---|---|
| అద్దం | రొయ్య | కళ్ళెం | సబ్బు |
| కుప్ప | మఱ్ఱి | లెన్స | వియ్యం |
| దెబ్బ | కవ్వం | గుఱ్ఱం | చెప్పు |

**కింది గుణింత వాక్యాలను చదవండి.**

1. కొయ్యగుఱ్ఱంపై చిన్ని బాబు ఎక్కాడు.
2. ఎద్దులబండి ఎక్కి ఊరు వెళ్ళాను.



AP SCERT

సాధనపత్రం 10


## ద్విత్వాక్షరాలు, పదాలు

తేది

### చదవడం - వ్యక్తపరచడం

**అ) పదాలు చదవండి.. చిత్రంతో జతపరచండి.**

| | |
|---|---|
| దువ్వెన | |
| కొబ్బరి | |
| రొయ్య | |
| ధనస్సు | |
| గుర్రం | |





**ఆ) పదాలను కలిపి చదవండి. రాయండి.**

సగ్గ, క్రొత్త, తెల్ల → బియ్యం

______
______
______

ఎర్ర, పచ్చ, అద్దాల → బస్సు

______
______
______

### రాయడం

**ఇ) గళ్ళలోని పదాలతో ఖాళీలను పూరించండి.**

| | | |
|---|---|---|
| గ | ద్ద | తా |
| ల | స్సీ | త |
| గొ | ళ్ళెం | య్య |
| కొ | బ్బ | రి |

1) గాలిలో ఎగిరేది ______
2) చల్లని పానీయం. ______
3) వేసవిలో ______ నీళ్ళు తాగడం మంచిది.
4) తలుపుకు వేసేది ______
5) నాన్నకు నాన్న ______



**ఈ) కింది పదాలలో ద్విత్వపదాన్ని గుర్తించండి.** (    )

అ) చెరువు  ఆ) కొడవలి  ఇ) బుర్రమీసం  ఈ) గొడుగు

**ఉ) ఉక్తలేఖనం:**

1. ______ 2. ______ 3. ______ 4. ______
5. ______ 6. ______ 7. ______ 8. ______
9. ______ 10. ______

ఉపాధ్యాయుని సంతకం

AP SCERT


# 11వ రోజు — సంయుక్తాక్షర పదాలు

**అభ్యసన ఫలితాలు:**

- సంయుక్తాక్షరాలను గుర్తించగలరు, చదవగలరు.
- సంయుక్తాక్షర పదాలను చదవగలరు, రాయగలరు.

**కింది చిత్రాలను చూడండి. చదవండి.**

సూర్యుడు | గుడ్లగూబ | కుర్చీ | నక్షత్రం | చక్రం | బల్బు | ఐస్‌క్రీమ్



ఒక హల్లుకు వేరొక హల్లు ఒత్తుగా చేరితే దానిని **సంయుక్తాక్షరం** అంటారు.

**భాషాక్రీడ: "చిత్రం పట్టు - పదం కనిపెట్టు."**

ఒక జట్టు వారికి సంయుక్తాక్షరాలకు సంబంధించిన చిత్రాల కార్డులను ఇవ్వాలి. రెండవ జట్టు వారికి ఆ చిత్రాలకు సంబంధించిన పదాల కార్డులను ఇవ్వాలి. మొదటి జట్టు వారు ఏ చిత్రాన్ని చూపిస్తే, రెండవ జట్టువారు ఆ చిత్రం యొక్క పదాన్ని తీసి చూపాలి. రెండు జట్లవారిచే ఆ పదాన్ని చదివింపచేయాలి. కృత్యంలో విద్యార్థులందరూ పాల్గొనేలా చూడాలి.




**కింది పదాలను చదవండి.**

| | | | |
|---|---|---|---|
| గుడ్లగూబ | పర్వతం | మాస్టారు | దర్జీ |
| పొట్లకాయ | సర్కారు | చక్రం | బల్బు |
| ఎడ్లబండి | పుస్తకం | కర్పూరం | ఖడ్గం |

**కింది వాక్యాలను చదవండి.**

1. బండికి చక్రాలు నాలుగు.
2. రమ్య కథల పుస్తకం చదువుతుంది.



AP SCERT

సాధనపత్రం 11

## సంయుక్తాక్షర పదాలు

తేది

### చదవడం - వ్యక్తపరచడం

అ) కింది పదాలు చదవండి. సంయుక్తాక్షరాల కింద గీత గీయండి.

| | | | |
|---|---|---|---|
| అపర్ణ | ప్రభాతం | అద్భుతం | వక్రరేఖ |
| పుస్తకం | స్నేహం | ఆరోగ్యం | ఆప్తులు |
| భాస్కరుడు | పద్మం | ఉల్కలు | ధర్మము |

ఆ) పదాలు చదవండి, చిత్రంతో జతపరచండి.

పుస్తకం

బల్బు

చక్రం

నక్షత్రం



### రాయడం

అ) కింది పేర్లు చదవండి. పట్టిక ఆధారంగా సంయుక్తాక్షర పదాలను వేరు చేసి రాయండి.

| | | |
|---|---|---|
| చంద్రకళ | క్రాంతి | రమ్య |
| ఆనంద్ | అమ్మ | రాహుల్ |
| శ్రద్ధ | కృష్ణ | శరణ్య |
| లావణ్య | సిద్ధు | ప్రశాంతి |

_______________ _______________

_______________ _______________

_______________ _______________

_______________ _______________

ఆ) 1) కింది పదాలలో సంయుక్తాక్షర పదం గుర్తించండి. (        )

అ) బస్సు ఆ) అద్దం ఇ) పూర్ణ ఈ) మాధవి

ఉ) ఉక్తలేఖనం:

1. ________ 2. ________ 3. ________ 4. ________

5. ________ 6. ________ 7. ________ 8. ________

9. ________ 10. ________

ఉపాధ్యాయుని సంతకం

AP SCERT


https://amaravathiteacher.com

# 12వ రోజు — వాక్యాలు, పేరాలు



**అభ్యసన ఫలితాలు:**

- గేయాన్ని అభినయంతో పాడగలరు.
- వాక్యాలను, పేరాలను చదవగలరు.
- వాక్యాలను, చిన్న పేరాలను రాయగలరు.



## అభినయగేయం

**కింది గేయాన్ని విద్యార్థులతో అభినయంతో పాడించండి.**




దసరా పండగ వచ్చింది - బొమ్మల కొలువు పెట్టింది.
సంక్రాంతి పండుగ వచ్చింది - సరదాలెన్నో తెచ్చింది.
క్రిస్మస్ పండుగ వచ్చింది - బహుమతులెన్నో ఇచ్చింది.
దీపావళి పండుగ వచ్చింది - దీపాల వెలుగు నింపింది.
రంజాన్ పండుగ వచ్చింది - మిఠాయిలెన్నో పంచింది.






## భాషాక్రీడ: పదాలను జతపరుచు - వాక్యం చదువు.

ఉపాధ్యాయుడు కొన్ని వాక్యాలను తీసుకొని వాటిని రెండు భాగాలుగా విభజించి, గ్రీన్‌బోర్డుపై రాయాలి. అవే భాగాలను పదాల కార్డులుగా తయారు చేసుకోవాలి. విద్యార్థులను రెండు జట్లుగా చేసి వారికి ఆ పదాల కార్డులను ఇవ్వాలి. రెండు జట్ల నుండి ఉపాధ్యాయుడు చెప్పిన పదాల కార్డులున్న విద్యార్థులు వచ్చి, పదాలను జతపరచాలి. వాక్యాలను చదవాలి. కృత్యంలో విద్యార్థులందరూ పాల్గొనేలా చూడాలి.




TaRL, FLN, TLM కిట్‌లో ఇచ్చిన పేరా కార్డులను బోర్డుపై అక్కడక్కడ అతికించాలి. విద్యార్థులు రెండు జట్లుగా చేసి ఒక జట్టు వారిచే పేరా కార్డులను బంతితో కొట్టమనాలి. రెండవ జట్టు వారిచే ఆ పేరాను చదివించాలి. ఈ విధంగా రెండు జట్ల వారిచే ఈ కృత్యాన్ని కొనసాగించాలి.




AP SCERT

సాధనపత్రం 12

## వాక్యాలు, పేరాలు

తేది

### చదవడం - వ్యక్తపరచడం

**అ) కింది పదాలు చదవండి. వాటిని ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.**

1) తోట, అందం ______________________

2) బడి, భోజనం ______________________

3) ఆకాశం, చందమామ ______________________

4) సైకిలు, బజారు ______________________

**ఆ) కింది పేరా చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**


ఆరోజు దీపావళి పండుగ. టపాసులు కొందామని ఆనంద్,ఉదయ్ బజారుకు వెళ్ళారు. అక్కడ వారు కాకర పువ్వొత్తులు, చిచ్చుబుడ్లు, తారాజువ్వలు, మతాబులు కొన్నారు. ఇంటికి తిరిగి వచ్చారు. సంతోషంగా పండుగ జరుపుకున్నారు.

**1) ఎవరెవరు బజారుకు వెళ్ళారు?**

జ: ______________________

**2) బజారులో ఏమేమి కొన్నారు?**

జ: ______________________



### రాయడం

**ఇ) కింది పట్టిక ఆధారంగా వాక్యాలు రాయండి.**

| | | |
|---|---|---|
| రమ్య | జున్నుముక్క | చదివింది |
| | కొబ్బరినీళ్ళు | ఆడుకుంది |
| | వెన్నెలలో | తాగింది |
| | ఎక్కాల పుస్తకం | తిన్నది |

______________________
______________________
______________________
______________________

**ఉ) ఉక్తలేఖనం:**

1. ________ 2. ________ 3. ________ 4. ________

5. ________ 6. ________ 7. ________ 8. ________

9. ________ 10. ________

ఉపాధ్యాయుని సంతకం

AP SCERT


https://amaravathiteacher.com

1. కింది అక్షరాలలో 'అచ్చు'ను గుర్తించండి. ( )

అ) క ఆ) ఉ ఇ) జ ఈ) న

2. కింది అక్షరాలతో ఏర్పడే పదాలను రాయండి.

(వ, ద, ప, క, ల)



________ ________ ________ ________

________ ________ ________ ________

3. కింది చిత్రాన్ని గుర్తించి సరైన పదాన్ని ఎంచుకోండి. ( )



అ) కాకి ఆ) చిలుక ఇ) పిచ్చుక ఈ) కోడి

4. కింది ఖాళీలలో ఉన్న ి , ీ ఉన్న గుణింత పదాలను రాయండి.



________ ________ ________ ________

________ ________ ________ ________

5. కింది పదాలలో ై , ౌ ఉన్న పదాల కింద గీత గీయండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| కొడుకు, | జైలు | రేగు, | పండు, | చౌక, | పాట, | బైరాగి, |
| తూనీగ, | దౌడు, | రోషం, | సైకిలు, | నౌక , | పౌరుడు, | గునపం |

6. చిత్రాన్ని చూసి పదం రాయండి.

 ________  ________

7. ప్రాస పదాలను జతపరచి రాయండి.

ఆట దండ : ________

కొండ పాట : ________

8. కింది పదాలను చదివి, పట్టికలో సరైన చోట రాయండి.

(కాకి, చిలుక, ఆవు, పులి, కొంగ, కుక్క, పావురం, నక్క)

| పక్షులు | జంతువులు |
|---|---|
| ________ | ________ |
| ________ | ________ |
| ________ | ________ |
| ________ | ________ |



AP SCERT


9. పదాలను సరిచేసి వాక్యం రాయండి.


వెళ్ళింది / సీత / ఊరికి

జవాబు : ______________________________

10. కింది ఖాళీలను సరైన అక్షరాలతో పూరించండి. రాయండి.

1. ప __ క ______________
2. గ __ ప ______________
3. చ __ రం ______________
4. ల __ గం ______________





( )

11. కింది ఖాళీలను సరైన అక్షరాలతో పూరించండి.

1. శ __ కం
2. పం __ గ
3. తల __ డ

అ) అ,ల,వ ఆ) త,డు,గ ఇ) య, వ, ల ఈ) ర, న, ల



12. కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.

1. ఆకాశం : ______________________________
2. బంతి : ______________________________



13. కింది చిత్రాన్ని చూసి కొన్ని వాక్యాలు రాయండి.



______________________________

______________________________

______________________________

ఉపాధ్యాయుని సంతకం

SCERT



https://amaravathiteacher.com

# సంసిద్ధత

## రెండక్షరాల పదాలు

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అండ | ఇల | ఉమ | ఊహ | ఐన | కడ | జడ | నగ | మగ | అల | ఇట | ఉష |
| ఎర | ఒర | కథ | తన | నస | యమ | ఆట | ఊక | ఈక | ఎద | ఒక | గద |
| తమ | పంట | రమ | ఆన | ఈగ | ఊచ | ఏక | ఓడ | గంట | తలం | పన | లత |
| ఆవ | ఈల | ఊడ | ఏట | ఔర | చలం | దయ | బస | లయ | ఆశ | ఈత | ఊట |
| ఏతం | కలం | జంట | దండ | మడ | వంట | | | | | | |

## మూడక్షరాల పదాలు

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అమల | ఆపద | ఉలవ | కడవ | చలమ | దవడ | పలక | రబస | అరక | ఆయన | ఉదర | కమల |
| చదరం | నడక | బయట | లలన | అచట | ఆవడ | ఊయల | కలప | జలజ | నలక | మమత | వనజ |
| అంబరం | ఆసర | ఎచట | కవల | భజన | నటన | మడమ | వంటకం | అమల | ఇచట | ఎడమ | ఐదవ |
| తడవ | నవల | మరక | వలస | అలక | ఇతర | ఎకరం | ఔషధం | తనయ | పడవ | మరల | శనగ |
| ఆనప | ఈయన | ఏడవ | గడప | తపన | పండగ | రగడ | సరళ | ఆమడ | ఉడత | కడప | గణన |
| తబల | పనస | రచన | సమత | | | | | | | | |

## గుణింతాక్షర పదాలు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| వానాకాలం | కిటికి | కీటకం | పాలన | పోకడ | రూపాయి | టోపి | వంకాయ |
| బూరలు | పొడుపు | కాగడ | గృహిణి | కోడలు | చిలక | మృగశిర | మోకాలు |
| తరగతి | తెలుగు | గౌరవం | రాఖీ | నెమలి | మౌనం | శీతాకాలం | తేయాకు |
| మొసలి | కుడుము | హేమంతం | సోదరి | మైదానం | వైశాఖం | అతిథి | పుండరీకం |
| కోమలి | మోతుబరి | రాగం | కైవసం | గంభీరం | కౌలు | నౌకాయానం | గంగానది |
| పూతరేకులు | గౌరి | దౌడు | | | | | |

## ఒత్తు పదాలు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| చుక్కలు | గడ్డపార | అప్పడం | దగ్గర | కత్తెర | దుప్పటి | పచ్చిక | బుద్ధుడు |
| ఖద్దరు | కొబ్బరి | మజ్జిగ | అద్దాలు | అమ్మమ్మ | కట్టెలు | పెట్టెలు | వెన్నెల |
| తొమ్మిది | బియ్యం | నువ్వులు | రాట్నం | గవ్వలు | బుర్రుపిట్ట | ఉషస్సు | సరస్సు |
| మధ్యాహ్నం | గబ్బిలం | ప్రాకారం | తృప్తి | విద్య | సాయంత్రం | కావ్యం | కొయ్యబొమ్మ |

## వాక్యాలు

అమ్మ జోలపాట పాడింది.
ఉగాది ఆరురుచుల పండుగ.
ఇంధనం పొదుపుగా వాడాలి.

మనం ఆట ఆడుదాం.
వారానికి ఏడు రోజులు.
గెలుపుకై పోరాడు.

కాకరకాయ చేదుగా ఉంటుంది.
అమల పూలు కోసింది.
వేమన శతకం రాశాడు.

AP SCERT